neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 20 ఆదివారం సెప్టెంబర్ 2026 సంపుటి : 22 సంచిక :289 పేజీలు 12 వెల : 5/-

## వంటగ్యాస్ సబ్సిడీకి బయోమెట్రిక్ తప్పనిసరి.. అక్టోబర్ 1 నుంచి కొత్త రూల్!



# ప్రజలను కోరిన సీఎం రేవంత్



- ప్రాజెక్టును పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శ
- భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఏఏఐకి భూమి అప్పగింత
- మూడు ప్యాకేజీలుగా పనులు, డిసెంబర్‌లో శంకుస్థాపన చేసేందుకు ప్రణాళిక

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వరంగల్ (మామునూరు) విమానాశ్రయానికి సముచితమైన పేరును సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తమ ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు
- భూదందాలు, అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీపడుతున్నాయని విమర్శ



ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లా డిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరా యింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండి పడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...


# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

- 20వ రోజ్‌గార్ మేళాలో 51,000 మందికి పైగా నియామక పత్రాల పంపిణీ
- భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ
- చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని
- రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం
- కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన



దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు.

# ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్




కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టు, భూ సేకరణ, పరిహారం పెరిగింది.. చిన్నదైన తమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం అంచనాలు పెంచారు.. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం కూడా అంచనాలు ఐదింతలు పెంచారు.. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.ఆంధ్రా ప్రభుత్వం నీటిని తరలిస్తున్నా పట్టింపు లేదు.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్ సమస్యలను ఎత్తి చూపే వార్తలను కవరేజ్ చేయాలి..సాగునీటి కష్టాలు, ఎల్‌నినో కష్టాలతో మాకు సంబంధం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది..మాకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడం ప్రతిపక్ష పార్టీ నాయకులుగా మా బాధ్యతఅని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. కాలం తెచ్చిన కరువు కాదు..నీళ్లు, కరెంట్, విషయంలో ప్రభుత్వం చేతులు ఎత్తేసింది..ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.శ్రీశైలం నుంచి తెలంగాణ 84 టీఎంసీ నీళ్లు వాడుకున్నారని చెప్పారు.. పాలమూరు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా మాత్రమే శ్రీశైలం నీళ్ల వాడుకోవచ్చు.. పాలమూరును పట్టించుకోకుండా పడావు పెట్టారు.. కేవలం కల్వకుర్తి నుంచి 84 టీఎంసీ ల ఎత్తిపోయడం సాధ్యం కాదు.. 8 టీఎంసీ లు మాత్రమే కల్వకుర్తి నుంచి ఎత్తిపోశారు.. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎల్లూరు పంపు హౌస్ మోటార్లు సరిగా నడపడం లేదన్నారు. అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు ఎండిపోయేలా..

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం
- నీళ్లు, మోటార్లు ఉన్నా ప్రభుత్వం వాడుకోలేకపోయిందని విమర్శ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శ నాస్త్రాలు సంధించారు.



## దానం నాగేందర్‌పై కోర్టు తీర్పు...

### కేసీఆర్‌కు చెంపపెట్టు అన్న మహేశ్ కుమార్ గౌడ్

- తెలంగాణలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కేసీఆరేనని విమర్శ
- ప్రభుత్వాలను కూల్చివేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని మండిపాటు
- ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ధీమా



దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్ కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు బీఆర్ఎస్, కేసీఆర్‌కు చెంపపెట్టు లాంటిదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల దుష్ట సంస్కృతిని ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని తీవ్రంగా విమర్శించారు. కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఎన్నిక జరిగితే ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం కాంగ్రెస్‌దేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు."గతంలో టీడీపీ టికెట్‌పై గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను, కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన సబిత ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చింది కేసీఆర్ కాదా?" అని ప్రశ్నించారు.దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థను బీజేపీ నాశనం చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ ఇద్దరూ ఒకే తరహా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

## కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం: పేర్ని నాని

తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం

సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరికఅధికార



పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

## పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

- రెజీనగర్ ఉపఎన్నిక బరి నుంచి తప్పుకున్న మమత అభ్యర్థి
- కొన్ని గంటలకే నిర్ణయం మార్చుకొని మళ్లీ పోటీ చేస్తున్నట్లు ప్రకటన
- మమత బెనర్జీ పట్టుబట్టడంతోనే వెనక్కి వచ్చిన రబీఉల్ ఆలమ్ చౌదరి
- నందిగ్రామ్‌లోనూ మమత వర్గానికి వరుస ఎదురుదెబ్బలు



# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

"ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు.ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు  కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.


# తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నటుడు అక్కినేని నాగేశ్వరరావు

### -ఎన్టీఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచిన ఏఎన్ఆర్

### -ఏఎన్ఆర్ ను పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో సత్కరించిన భారత ప్రభుత్వం

### -నేడు ఆయన జయంతి

ఒక రైతు కుటుంబంలో పుట్టి, నాటకరంగం ద్వారా వెండితెర మీదకు వచ్చిన వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు.తెలుగు సినిమా తొలినాళ్ళ అగ్రనాయకులలో ఆయన ఒకడు.తెలుగు నటుడిగా, నిర్మాతగా, మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు.సుమారు 255 చిత్రాల్లో నటించాడు. నాటకాలలో స్త్రీ పాత్రల ద్వారా ప్రాముఖ్యత పొందాడు.  ధర్మపత్ని సినిమాతో అతడి సినీజీవితానికి తెరలేచింది. అప్పటినుండి రకరకాల తెలుగు,  తమిళ సినిమాలలో 75 సంవత్సరాలకు పైగా నటించాడు. ఎన్టిఆర్ తో పాటు తెలుగు సినిమాకి మూల స్తంభంగా నిలిచారు. మూడు ఫిల్మ్ ఫేర్ తెలుగు అత్యుత్తమ నటుడు పురస్కారాలు అందుకున్నాడు. భారతీయ సినీరంగంలో చేసిన కృషికి దేశంలో పౌరులకిచ్చే రెండవ పెద్ద పురస్కారమైన పద్మ విభూషణ్ పురస్కారంతో పాటు భారత సినీరంగంలో జీవిత సాఫల్య పురస్కారమైన దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు పొందాడు. ఎన్టీరామారావుతో కలిసి 14 సినిమాల్లో నటించాడు. దాసరి నారాయణరావు ఎన్.టి రామారావు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు రెండు కళ్ళని వ్యాఖ్యానించాడు. ఈయన తెలుగు సినిమాను చెన్నై నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాడు. తెలుగు సినిమాలో అరుదైన నటుడిగా గుర్తింపు పొందాడు. వ్యక్తిగతంగా ఆయన నాస్తికుడు. అయినా ఎన్నో భక్తి సినిమాలలో నటించాడు. కొడుకు నాగార్జున, మనవడూ నాగచైతన్యతో కలిసి నటించిన మనం సినిమా ఆయన నటించిన చివరి చిత్రం. అక్కినేని 100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపు విడుదల చేశారు.అక్కినేని నాగేశ్వరరావు కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా నందివాడ మండలం రామాపురంలో 1924 సెప్టెంబరు 20 న అక్కినేని వెంకటరత్నం, పున్నమ్మ దంపతులకు జన్మించాడు. చిన్ననాడే నాటకరంగం వైపు ఆకర్షితుడై అనేక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించాడు. అక్కినేనితో అన్నపూర్ణ వివాహం 1949 ఫిబ్రవరి 18న జరిగింది. ఆమె పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో 1933 ఆగస్టు 14న జన్మించింది. వారికి ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు, అక్కినేని వెంకట్, నాగార్జున, సత్యవతి, నాగ సుశీల, నాగ సరోజ.భార్య పేరుతో అన్నపూర్ణ స్టుడియోస్ నిర్మించాడు. అన్నపూర్ణ స్టుడియోస్ బేనర్ ద్వారా, కుమారుడు అక్కినేని నాగార్జున, మనవళ్లు సుమంత్, అఖిల్ సహా పలువురు నటీనటుల్నీ, దర్శకుల్నీ పరిచయం చేశాడు. ఆయన భార్య అన్నపూర్ణ 2011 డిసెంబరు 28 న మరణించింది. ప్రముఖ చిత్రనిర్మాత ఘంటసాల బలరామయ్య  విజయవాడ రైల్వే స్టేషన్లో అక్కినేనిని చూసాడు. ఆ తరువాత సినిమాలకు పరిచయం చేసాడు. చిన్నప్పటి నుండి నాటకాల మీద వున్న ఆసక్తి తోనే 1941 లో పి.పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన ధర్మపత్ని చిత్రం ద్వారా బాల నటుడిగా పరిచయమయ్యాడు. ఆ తర్వాత 1944 లో ఘంటసాల బలరామయ్య తెరకెక్కించిన సీతారామ జననం సినిమాలో పూర్తి స్థాయి కథానాయకుడిగా నటించాడు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో కలిపి 256 సినిమాల్లో నటించాడు. తెలుగు చలనచిత్ర రంగములో తన సహనటుడు నందమూరి తారక రామారావుతో కలిసి 14 నటించిన సినిమాలు ఆర్థికంగా విజయం పొందడమే గాక, అగ్రశ్రేణి నటుల కలయికకు నాంది వేసినారు. అతను అందు కున్నాడు  – 1977 లో ఆంధ్ర విశ్వవి ద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణ అవార్డు,2011లో భారత ప్రభుత్వం నుండి పద్మవిభూషణ్,1988లో భారత ప్రభుత్వం నుండి పద్మ భూషణ్,1968లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డులు పొందారు.1980లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు,1991లో భారత రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ నుండి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు స్వీకరించారు. 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం తో పాటు ఎన్నో అవార్డు లు పొందారు.మనిషిగా, సంఘజీవిగా కూడా అక్కినేని తనవంతు కృషి చేశాడు. గుడివాడలోని కళాశాలకు భూరి విరాళమిచ్చినందుకు ఆ కళాశాలక అక్కినేని నాగేశ్వరరావు పేరిట ఏఎన్ఆర్ కళాశాల అని నామకరణం పెట్టారు. తాను చదువుకోలేనందుకే పేదరికంలో ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు, విరాళాలు ఏర్పాటు చేశాడు. విరాళాల రూపంలోనే కాకుండా సమాజ నిర్మాణానికి తోడ్పడడానికి  సుడిగుండాలు, మరో ప్రపంచం వంటి సందేశాత్మక చిత్రాలను ఆదుర్తి సుబ్బారావుతో చక్రవర్తి చిత్ర పతాకంపై నిర్మించాడు. అక్కినేని నాగేశ్వరరావు 91 సంవత్సరాల వయసులో 2014, జనవరి 22 న మరణించాడు. అర్థరాత్రి దాటాక ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండడంతో కుటుంబసభ్యులు 2.45 గంటల సమయంలో బంజారాహిల్స్ లోని కేర్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. పదినిమిషాలకే డా. సోమరాజు వైద్యుల బృందంతో పరిశీలించగా మృతిచెందారని నిర్ధారణ అయింది.ఆయన అంతిమయాత్రకు చాలామంది సినీ ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. అక్కినేని నాగేశ్వరరావు మరణం తెలుగు సినిమాకు తీరని లోటని పేర్కొన్నారు.తపాలా శాఖ 19-09-2018 న పద్మవిభూషణ్ డా. అక్కినేని నాగేశ్వరరావు  95వ జయంతి సందర్భంగా ఒక ప్రత్యేక తపాలా కవర్ ను విడుదల చేసారు.100వ జయంతి సందర్భంగా అక్కినేని స్మారక తపాలా స్టాంపును 2024, సెప్టెంబరు 20న హైదరాబాద్ డాక్ సదన్ లో విడుదల చేశారు. .




# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు

### -అన్ని శాఖల సమన్వయంతో చర్యలు

### -గణేష్ నిమజ్జన మార్గం, స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్





నీలగిరి వార్త : గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లను అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టామని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు.గణేష్ నిమజ్జన మార్గం,నిమజ్జన స్థలాన్ని  మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ శనివారం పరిశీలించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి ం, నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన మార్గంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జన మార్గంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణేష్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల రమేష్ గారు, లైశెట్టి రాజు, గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ వంగల తిరుమలేష్, మున్సిపల్ అధికారులు,  తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి ప్రజలను కోరిన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు, కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించిందని, ప్రజలకు అత్యవసరమైన విమానాశ్రయ నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రూ. 295 కోట్లు కేటాయించి, ఆ భూమిని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఏఏఐ) అప్పగించినట్లు తెలిపారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని, పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ఒక నూతన ముఖద్వారమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానమవుతున్న తెలంగాణకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. మూడు ప్యాకేజీల్లో పనులు విమానాశ్రయ నిర్మాణ పనులను ఏఏఐ మూడు ప్యాకేజీలుగా చేపడుతోంది. మొదటి ప్యాకేజీలో 953 ఎకరాల ప్రాంగణం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రన్‌వే, పార్కింగ్, డ్రైనేజీ వ్యవస్థల పనులు ఉంటాయి. మూడో ప్యాకేజీలో భాగంగా రూ. 213.59 కోట్ల అంచనా వ్యయంతో టెర్మినల్ భవనం, ఏటీసీ టవర్, ఫైర్ స్టేషన్, పవర్ సబ్‌స్టేషన్లను నిర్మించనున్నారు. వీటికి సంబంధించిన టెండర్లను నవంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. డిసెంబర్‌లో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు.శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు."నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

# పోటీ నుంచి వైదొలగినట్లు ప్రకటన.. గంటల్లోనే మనసు మార్చుకున్న మమతా బెనర్జీ పార్టీ అభ్యర్థి

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ ఉప ఎన్నికల రాజకీయాలు నాటకీయ పరిణామాలతో ఒక్కసారిగా వేడెక్కాయి. శనివారం ఉదయం మమత బెనర్జీకి షాకిస్తూ పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన రెజీనగర్ అభ్యర్థి రబీఉల్ ఆలమ్ చౌదరి, కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. మమత బెనర్జీ స్వయంగా చొరవ చూపి పట్టుబట్టడంతో ఆయన తిరిగి పోటీలో నిలిచేందుకు అంగీకరించారు.శనివారం ఉదయం, రాష్ట్ర యంత్రాంగం తమ పార్టీ కార్యకర్తలను వేధిస్తోందని, తమకు అధికారిక పార్టీ గుర్తును కేటాయించలేదని ఆరోపిస్తూ రబీఉల్ ఆలమ్ చౌదరి ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామం మమత వర్గంలో తీవ్ర గందరగోళానికి దారితీసింది. అయితే, వెంటనే రంగంలోకి దిగిన మమత బెనర్జీ ఇతర సీనియర్ నాయకులతో కలిసి ఆయనతో చర్చలు జరిపారు. పార్టీ అధిష్ఠానం ఒత్తిడితో తన మనసు మార్చుకున్న రబీఉల్, తాను పోటీలో కొనసాగుతున్నట్లు మధ్యాహ్నం స్పష్టం చేశారు.అక్టోబర్ 6న రెజీనగర్‌తో పాటు నందిగ్రామ్‌లోనూ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే నందిగ్రామ్‌లో మమత వర్గం అభ్యర్థిగా ప్రకటించిన సంచితా ప్రధాన్ దే, ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన అనంతరం తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి మమత మద్దతు ప్రకటించగా, ఆ కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌ను 2007 నాటి ఓ పాత హత్య కేసులో పోలీసులు అరెస్ట్ చేయడం గమనార్హం.తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన చీలిక కారణంగా ఎన్నికల సంఘం పార్టీ పేరును, గుర్తును తాత్కాలికంగా స్తంభింపజేసింది. మమత వర్గానికి "మమత ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఫుట్‌బాల్ ప్లేయర్" గుర్తును, ప్రత్యర్థి వర్గానికి "డెమోక్రటిక్ తృణమూల్ కాంగ్రెస్" పేరుతో "ఎన్వలప్ కవరు" గుర్తును కేటాయించింది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమత బెనర్జీ ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పరిణామాల మధ్య బెంగాల్ ఉప ఎన్నికలు సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నాయి.

# వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# పల్లా నరసింహ రెడ్డి నీ పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

## కూనమనేని సాంబశివ రావు

**దేవరకొండ నీలగిరి వార్త**

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి కుమారుడు పల్లా సుదీర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే సాంబశివరావు. శనివారం దేవరకొండ మండలం పడమట పల్లి గ్రామంలో సుధీర్ రెడ్డి మరణించిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది .ఈ సందర్భంగా సాంబశివ రావు మాట్లాడుతూ సుధీర్ పెద్దా చిన్నా తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండేవాడని ఉద్యోగం చేస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చేదోడుగా ఉండేవాడని అన్నారు. సుదీర్ మరణం నరసింహారెడ్డి కుటుంబానికి పార్టీకి కూడా నష్టమని ఆయన అన్నారు. నరసింహారెడ్డి దంపతులు ధైర్యం కోల్పోకుండా గుండె నిబ్బరంతో ఉండాలని సూచించారు. చేతికి ఎదిగిన కొడుకు తల్లిదండ్రుల కండ్ల ముందే మరణిస్తే ఆ బాధను తట్టుకోవడం చాలా కష్టమని అన్నారు. పల్లా నరసింహారెడ్డి జీవితాంతం పేద ప్రజల కోసం పార్టీ కోసం నిరంతరం పోరాడుతున్నాడని వారి పోరాటాలు ముందు కూడా అలాగే కొనసాగాలని వారి కుటుంబానికి రాష్ట్ర సిపిఐ పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా నరసింహారెడ్డి పల్లా సులోచన దంపతులతో పాటు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి వెంకటరమణ, పల్లా రంగా రెడ్డి,బొమ్మగాని కిరణ్, కిన్నెరి యాదయ్య, కె గోవర్ధన్,జే భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, ధర్మ, మాధవ రెడ్డి, రవీందర్ శర్మ వెంకటయ్య ,నరసింహ , కృష్ణయ్య, అంజయ్య, దశరథ తదితరులు పాల్గొన్నారు



# ఇళ్లస్థలాల కోసం పోరుబాట పట్టిన జర్నలిస్టులు

## టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో నల్లగొండలో రిలే నిరాహార దీక్ష

## సంఘీభావం తెలిపిన దేవరకొండ డివిజన్ జర్నలిస్టులు

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లా కేంద్రంగా కలెక్టర్ కార్యాలయం వద్ద టి యు డబ్ల్యూ జె ఐ జె యు ఇళ్ల స్థలాల కోసం చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదే గిరిధర్ రావు నేతృత్వంలో శనివారం వివిధ మండలాల నుండి జర్నలిస్టులు హాజరై సంఘీభావాన్ని ప్రకటించారు .ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే ఐ జేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు మాట్లాడుతూ ఎంతో కాలంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడంతో ఏళ్లుగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జర్నలిస్టులపై సానుకూలంగా స్పందించి ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలు జిల్లా స్థాయిలో చేపడుతున్నారని ఇళ్ల స్థలాలు కేటాయింపు చేయకపోతే డివిజన్ స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. సమాజంలో జర్నలిస్టులు వృత్తిని నమ్ముకొని చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీస్తున్నారని ఆయన అన్నారు.

**సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర**

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలో తీసుకెళ్లి బాధ్యత జర్నలిస్టులదేనని అయినా ప్రభుత్వాలు జర్నలిస్టుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. అవినీతిని అంతమొందించడంలో కీలక భూమిక పోషిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ప్రజల గొంతుక అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు ,ఉపాధ్యక్షులు ఖాజా మొహీనుద్దీన్ ,కార్యదర్శి మద్ది శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బూడిద శ్రీనివాస్ యాదవ్ ,సహాయ కార్యదర్శి ఇలియాస్ బాబా తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు .



# పేదింటి బిడ్డ ఎంబీబీఎస్ సీటు సాధించి..

## నీట్ లో ప్రతిభ కనబరిచిన దేవరకొండ విద్యార్థిని నక్క వర్షిత

## ఇంటర్ లో 98.4 శాతం మార్కులు

## నీట్ లో 434 మార్కులు



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన నక్క నాగరాజు నాగమణిల కుమార్తె నక్క హర్షిత ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షల్లో 434 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4,423 ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు శనివారం తెలిపారు. హర్షిత దేవరకొండ లోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ లో ఉన్నత పాఠశాలలో విద్యను 10వ తరగతి వరకు అభ్యసించింది. అనంతరం కర్నూలు లోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. పదవ తరగతి లో విద్యార్థినికి 9.7/ 10 జిపిఏ ఇంటర్మీడియట్ లో 984/1000 మార్కులు సాధించారు విద్యార్థిని విద్యార్థి దశ నుండే మంచి ఫలితాలు సాధిస్తూ వచ్చిన హర్షిత నీట్ నూ మంచి మార్కులు సాధించడం పట్ల కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు హర్షిత భవిష్యత్తులో వైద్య విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# తిదేడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో హిందీ భాషా దినోత్సవం

## తిదేడు గ్రామ కీర్తిశేషులు డాక్టర్ చలపతిరావు కుమారుడు వైద్యుల కృష్ణమూర్తి దాతృత్వం

**దేవరకొండ నీలగిరి వార్త**

చింతపల్లి మండలం తిదేడు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో హిందీ భాష దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సురేందర్ అధ్యక్షతన హిందీ ఉపాధ్యాయులు లెంకల రామిరెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటం పేట గ్రామ నివాసి కీర్తిశేషులు డాక్టర్ చలపతిరావు కుమారుడు వైద్యుల కృష్ణమూర్తి ముఖ్య అతిథిగాహాజరై విద్యార్థులను ఉద్దేశించి హిందీ భాష నేర్చుకోవడం ఎంతో మంచిదని అన్నారు. 2026 పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని జి సౌమ్యకు ప్రతిభ అవార్డుతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కృష్ణమూర్తి ని అభినందించారు. హిందీ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందీ నేర్చుకుంటే ఎంతో మేలని నా మిత్రుడైన కృష్ణమూర్తి విద్యార్థులను ప్రోత్సాహకంగా 2027 సంవత్సరానికి గాను ప్రోత్సాహక బహుమతులు ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు . హిందీ భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకుబహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పద్మ వై . శ్రీ రాములు పి .శ్రీరాములు జి .దేవకుమార్ ,ఈ. విష్ణుకాంత, పి. వాసుదేవ రెడ్డి, కే .చందూలాల్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు





# దేవరకొండ ఖిల్లా కు పూర్వ వైభవం





## జిల్లా పర్యటక సమాచార అధికారి అక్టర్ అలీ

## నోడల్ ఆఫీసర్ డిపిఓ తరుణ్ చక్రవర్తి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఖిల్లా దుర్గం పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పర్యటకశాఖ కృత నిశ్చయంతో ఉందని అందుకు గాను 77 లక్షల రూపాయలతో 21 అంశాలతో డిపిఆర్ తయారు చేయడం కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యటక సమాచార అధికారి అక్బర్ ఆలీ నోడల్ ఆఫీసర్ డిపిఓ తరుణ్ చక్రవర్తి తెలిపారు.రాష్ట్ర పర్యటకశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ లేక పూర్వకంగా అందించిన ఆదేశాల మేరకు శనివారం దేవరకొండ ఖిల్లా దుర్గం లో పర్యటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటక శాఖ నుండి 77 లక్షల రూపాయలు మంజూరైనట్లు వీటితో పాటు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఐదు నుండి 6 కోట్లు మంత్రి ద్వారా మంజూరు ఇప్పించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో పర్యటకంగా అభివృద్ధి చేయాల్సినటువంటి దేవరకొండ ఖిల్లా దుర్గంలో జాతీయ ప్రపంచ పర్యటకులను ఆకర్షించే విధంగా దుర్గాన్ని ఆధునికరించడానికి ప్రాథమిక మైనటువంటి 21 ప్రణాళికలను గుర్తించి నివేదికలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని జిల్లా కలెక్టర్ నుండి పర్యటక శాఖ కు పంపనట్లు తెలిపారు. పర్యాటకశాఖ ఆదేశాల మేరకు ప్రణాళికలను పూర్తి చేయడం కోసం సర్వే చేపట్టినట్టు తెలిపారు. ఎమ్మెల్యే ,జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కమిషనర్ కలెక్టర్ తో ఖిల్లా ను సందర్శించనున్నట్లు తద్వారా పూర్తయిన పనులను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు.

**ఈనెల 22న యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు**

ఈనెల 22న ప్రపంచ పర్యటక దినోత్సవాన్ని పురస్కరించుకొని నలగొండలో కళాశాల స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు హైదరాబాదులోప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు సర్టిఫికెట్ ప్రశంసా పత్రం నగదు అందజేయనున్నట్లు తెలిపారు.

**దేవరకొండ మున్సిపాలిటీలో హై స్కూల్ స్థాయిలో పోటీలు**

ఐదు అంశాలపై దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నట్లు విజేత లేని వారికి ప్రశంస పత్రం నగదు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ సబ్ కలెక్టర్ మున్సిపల్ చైర్ పర్సన్ కమిషనర్ పట్టణ ప్రజలు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి , పర్యావరణ పరిరక్షణ అధికారిశక్రు నాయక్ , మున్సిపల్ ఏ రాజు, దుర్గం చారిత్రక కారుడు యూనుస్ ఫర్హాన్, పులిజాల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుని ఇంటి వద్ద నిమజ్జనం

## నీటిలో కరిగించి మొక్కలకు మట్టిని అందించి

## విన్నతంగా మట్టి వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని దొడ్డి అశోక్ సువర్ణ కాంప్లెక్స్ లో ప్రతిష్టించినటువంటి మట్టి వినాయకుడిని శనివారం ఇంటి ఆవరణలోనే నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా శాస్త్రీయంగా పూజలు నిర్వహించిన వినాయకుని ఆవరణలోని ఓ తొట్టిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంప్లెక్స్ వాసులంతా నీటిని పోయగా కరిగి మట్టిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి అశోక్ సువర్ణ దంపతులు మాట్లాడుతూ మొట్టమొదటిసారి దేవరకొండ పట్టణంలో మట్టి వినాయకుని ఏర్పాటు చేశామని తెలిపారు. డాక్టర్ మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ వద్ద మెట్టి యార్డ్ వద్ద నుండి తీసుకువచ్చిన వినాయకుడిని లో విత్తనాలు ఉంటాయని వాటిని తిరిగి నిర్వాహకుల ఇండ్లలో మొక్కలుగా పెరిగేటువంటి అవకాశం ఉంటుందని వినాయకుడు ఎక్కడికి వెళ్ళడని సాక్షాత్తు మన ఇంటి ఆవరణలోని మొక్కల రూపంలో కనిపిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# గణేశ ఉత్సవాల్లో నేడు భాస్కర్ పర్యటన

## పలు గ్రామాల్లో గణనాథుడిని దర్శించుకోనున్న ఈఎల్‌వీ భాస్కర్

## ఘన స్వాగతానికి ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీలు

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబరు 19:**

గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గట్టుప్పల్ మండలంలో ఆదివారం సందడి నెలకొననుంది. ఈఎల్వీ భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు?నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఆయా గ్రామాల ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.?గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ భాస్కర్ ఆయా గ్రామాల్లో పర్యటించనుండటంతో నిర్వాహకులు, భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. ఆయన పర్యటన సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.శివన్నగూడెం రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆకాంక్షతో ముందుకు సాగుతున్న డాక్టర్ భాస్కర్‌కు మండల ప్రజల తరఫున మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల సమస్యలు, ప్రాంత అభివృద్ధి అంశాలపై ఆయన చూపుతున్న ఆసక్తిని వారు ప్రస్తావించారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా డాక్టర్ భాస్కర్ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.



# వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా.

## 27 వ డివిజన్ దయానంద కాలనీ అబ్బని కుంట ప్రాంతాల అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వరంగల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆరవ రోజు 27 డివిజన్లోని దయానంద కాలనీ అబ్బనికుంటలో వేరువేరుగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27వ డివిజన్లో దయానంద కాలనీ లో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅబ్బని కుంటలో కాంగ్రెస్ నాయకులు బల్ల సదానందం ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక నవరాత్రుల భాగంగా ఆరవ రోజు విగ్నేశ్వరుని దర్శించుకుని మొక్కులు సమర్పించుకుని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు విగ్నేశ్వరుడు భక్తులకు దర్శనమిస్తారని అన్నారు ఆరవ రోజు విఘ్నేశ్వరునికి పూజలు చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఈ ప్రాంత వాసులు చేపట్టినట్లు అన్నారు ఇంకా ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు బల్ల సదానందం గూడ శారద బోళ్ల సుజాత బోళ్ల వినయ్ రాజేందర్ ఠాగూర్ బజరంగ్ సింగ్ దయానంద్ కాలనీ స్థానిక పెద్దలు దేవసాని శ్రీనివాస్ దేవసాని ఉపేందర్ దయానంద్ కాలనీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు కొప్పుల శశి ,కొత్తకొండ వంశీ, కాప ఉదయ్, పింటూ, నాని, ఆకాష్, పాండు తదితరులు పాల్గొన్నారు




# హోటల్స్, బేకరీలను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.

### -కలిసి పాల్గొన్న వినియోగదారుల జాతీయ ప్రతినిధులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మౌనిక లు వినియోగదారుల జాతీయ ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, మొగిలి చర్ల సుదర్శన్, రాష్ట్ర ప్రతినిధి రావుల రంజిత్ కుమార్ లతో కలిసి వరంగల్ లోని కొత్తవాడ లోని జెప్టో ఆన్ లైన్ మార్కెటింగ్ స్టోర్స్, మండి బజార్ లోని రెడ్ బకెట్ బిర్యానీ, కాంటినెంటల్ బేకరీ, గ్రాంపస్ బేకరీ లలో తనిఖీ లు నిర్వహించారు. వినియోగదారుల జాతీయ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు, స్వస్తిక్ కారం పొడి ప్యాకింగ్ పై "100% నేచురల్" అనే ముద్రణ కేంద్ర వినియోగదారుల హక్కుల పరిరక్షణ అథారిటీ నిబంధనల ప్రకారం నిషేధంలో ఉన్నదని, బిర్యానీ అమ్మకాల్లో ఆన్ లైన్ విధానాల వల్ల వినియోగదారులు మోసపోతున్నారని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. రు.15/- ధర ఉన్న ఎగ్ పప్ ఆన్ లైన్ ద్వారా రు. 70/- లకు అమ్మకం చేయడం తో పాటు నాసిరకం మైదా వాడకం వల్ల వినియోగదారులు ఆరోగ్య పరంగా, ఆర్థికంగా మోసపోతున్నారని వినియోగదారుల ప్రతినిధులు సాంబరాజు చక్రపాణి, మొగిలిచర్ల సుదర్శన్ లు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. రు.130/- స్మాల్ బకెట్ బిర్యానీ, ఆన్ లైన్ యాప్ లు రు.180/- లకు అమ్ముతూ, అదనంగా ప్లాట్ ఫాం ఫీజులు వసూలు చేయడం అనుచిత వ్యాపార పద్ధతులు గా ఉన్నాయని ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మౌనిక లు స్వస్తిక్ బ్రాండ్ కారనీ కి సంబందించిన పాకెట్స్ ను సేకరించారు.ఈ సందర్భంగా వినియోగదారుల జాతీయ ప్రతినిధులు మాట్లాడుతూ ఇటువంటి వాటి పట్ల వినియోగదారులు అప్రమత్తతో తో వ్యవహరించాలని సకాలంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచార అందించాలని కోరారు.



# స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఘనంగా 'గ్రీన్ కలర్ డే' వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ధర్మవరం పట్టణంలోని స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శనివారం రోజున ప్రీ-ప్రైమరీ సెక్షన్ విద్యార్థులకు 'గ్రీన్ కలర్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపాల్ పద్మ అతిథులుగా హాజరై ఈ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రీ-ప్రైమరీ చిన్నారులందరూ పచ్చని దుస్తుల్లో అలరారుతూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆవరణమంతా పచ్చని బెలూన్లు, రకరకాల ఆకుకూరలు మరియు కూరగాయల ప్రదర్శనతో కోలాహలంగా మారింది. కరస్పాండెంట్ రామకృష్ణ రాజు ప్రిన్సిపాల్ పద్మ చిన్నారులతో మాట్లాడుతూ, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, అలాగే పచ్చని ప్రకృతి ప్రాముఖ్యతను ఎంతో సులభంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. చిన్నతనంలోనే విద్యార్థులకు రంగుల పట్ల స్పష్టత, సృజనాత్మకత పెంపొందించేందుకు ఈ వేడుకలు ఎంతో ఉపయోగపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 19):**

హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్ జన్మదిన వేడుకలు స్థానిక హయత్ నగర్ స్వామి శంకర్ ఫంక్షన్ హాల్ నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి వారి తో పాటు ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి రెడ్డి,హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు బిఆర్ఎస్ పార్టీ హయత్ నగర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# అంగరంగ వైభవంగా హయత్ నగర్ శ్రీనివాస ఆసుపత్రి లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

### శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఆస్పత్రి యాజమాన్యం

**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు19) :**

హయత్ నగర్ బస్టాండ్ సమీపంలోని శ్రీనివాస హాస్పిటల్ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. 6వ రోజైన శనివారం ఆస్పత్రి చైర్మన్ డా.ఎన్.రవీంద్ర రావు, సిబ్బంది వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ డా.ఎన్. రవీంద్ర రావు మాట్లాడుతూ..మానవ సేవే మాధవసేవ అని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు.స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీప, డాక్టర్ సుప్రియ, సునీల్, రామారావు, శివ, గణేష్, నవీన్, శ్రవణ్, గోపాల్, శ్రీనివాస్, కురుమయ్య, కళ్యాణ్, మహిమ, పూజ, పల్లవి, దుర్గ, రేణుక, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



# వీఆర్ఏల సమస్యల పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘ కొవ్వూరుమండల అధ్యక్షుడు వర్ధనపు గంగయ్య డిమాండ్ చేశారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఎఉద్యోగులు నిరసన తెలియజేశారుగత తొమ్మిది సంవత్సరాలుగా నెలకు రూ. 10,500 వేతనంతో పని చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోకపోవడం పట్ల వీఆర్ఎలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందున, ఈ అరకొర వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం ఎంతో కష్టతరంగా మారిందని వారు వాపోయారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పరిష్కారమూ లభించలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన విధంగానే ఆంధ్రప్రదేశ్లో కూడా వీఆర్ఏ లను రెగ్యులర్ చేసి పే స్కేల్ వర్తింపజేయాలని కోరారు డిమాండ్ చేశారు. దీంతో పాటు నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ 'వన్ టైమ్ సెటిల్మెంట్' ద్వారా వీ ఆర్ఏ లుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏ.లందరికీ 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. అలాగే విధి నిర్వహణలో మరణించిన వి.ఆర్.ఎ.ల కుటుంబాల్లో అర్హులైన వారికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వి.ఆర్.ఎ. సంఘం నాయకులు, సభ్యులు కె. సూర్యచంద్రరావు, కె. రాజబాబు, ఏ. అచ్చిబాబు, ఎస్.కె. నాగూర్ బేబి, దున్న బ్రహ్మన్న, టి. లక్ష్మి, సిహెచ్. మరియమ్మ, కె. కోట కృష్ణ, కొయ్య వెంకట్రావు, తాడిమల్ల చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో తిమ్మారెడ్డిపల్లిలో వినాయక నిమజ్జనం.

## సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనోత్సవం.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లాప్రతి నిది నవాబ్ పేట్ మండలం**

నవాబుపేట్ మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వినాయక నిమజ్జనోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులు భజన పాటలు పాడుతూ, యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు కోలాటం ఆడుతూ సందడి చేశారు. గణపతి నామస్మరణలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
అనంతరం వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయడంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గ్రామస్తులు శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పై తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

## నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ నడిగడ్డ తాండలో కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవానికి స్థానిక గిరిజన సంక్షేమ సంఘం కమిటీ మరియు మహిళా కమిటీ ఆహ్వానం మేరకే వచ్చారని గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తాండలో ఉన్న సి ఆర్ పి ఎఫ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని, అలాంటి ఎమ్మెల్యే పై కొంతమంది తమ వ్యక్తిగత స్వార్థం కోసం, రాజకీయ లబ్ది కోసం, సోషల్ మీడియాలో, పేపర్ స్టేట్మెంట్లలో తప్పుడు సమాచారంతో ప్రచారం చేస్తున్నారని గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తండా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.భవిష్యత్తులో తాండ అభివృద్ధికి ఎవరు అడ్డుపడినా, తప్పుడు ప్రచారం చేసినా సహించబోమని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా గాంధీ ప్రజలకి అందుబాటు లో ఉండి ప్రజా సేవలో వారి పంథాను, విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులు సభావత్ హన్మ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఆర్ బాలు నాయక్, మోతిరామ్ నాయక్, అబ్రహం, సోమేశ్, రవి నాయక్, సుధాకర్ యూత్ నాయకులు, ఇస్లావత్ లక్ష్మణ్, శివ నాయక్,మాన్య నాయక్,మహిళా కమిటీ నాయకులు ఉపాధ్యక్షులు నేనావత్ బుజ్జి బాయి, చాందీ బాయి, చిట్టి బాయి, సునీత, ప్రేమలత,లలిత, లక్ష్మి,సరిత,సునీత అన్నపూర్ణ,బుజ్జి బాయి భాగ్య బేబీ బాయి తదితరులు పాల్గొన్నారు.ఎ



# జయ దుర్గా దేవి ప్రాంగణంలో గణేశ లడ్డును వేలంలోపాల్గొని 1.9 లక్ష తొమ్మిది వేలకు దక్కించుకున్న యు.అశోక్ లక్ష్మీ దంపతులు .

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్ నగర్ జాతీయ రహదారి పక్కనగల మైసమ్మ అమ్మవారు (జయదుర్గ అమ్మవారి) ప్రాంగణంలో శుక్రవారం రోజున మన ఆలయంలో గల శ్రీ గణపతి స్వామి వారి లడ్డును బహిరంగ వేలం వేయగా హైదర్ నగర్ గ్రామం రామ్ నరేష్ నగర్ కాలనీ వాస్తవ్యులైన యు.అశోక్ లక్ష్మి ఈ వేలంలో పాల్గొని రూ 1,09,000=00 రూపాయలకు వినాయకుడి లడ్డును కైవసం చేసుకోవడం జరిగిందని ఆలయ పురోహితులు,నవీన్ కుమార్ స్వామి,చంద్ర శేఖర్ స్వామిలు వారు వేలంలో పాట పాడి తీసుకోవడం జరిగిందన్నారు.ఈ విషయంలో అశోక్ వారి సతీమణి లడ్డును వేలంపాటలో దక్కించుకోవడంతో వారి కుటుంబ సభ్యులకు శ్రీ అమ్మవారి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మైసమ్మ జయదుర్గ ప్రధాన అర్చకులు ఇద్దరు మీడియా ప్రతినిధులతో విషయాన్ని తెలియజేశారు.లక్ష తొమ్మిది వేల రూపాయలకు పలికిన లడ్డు గతం కంటే ఏడాది హైలెట్ గానే వేయడం జరిగిందని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నట్లు వారు స్పష్టం చేశారూ.



## మామునూరు ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి.

### వినాయక నిమజ్జన ఏర్పాట్లపై వినతి పత్రం ఇచ్చిన.

### రంగసాయ పేట కాలనీల డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె రవీందర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం మామునూరు ఏసీపీ క్యాంప్ కార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్లు మామునూరు సీఐ శ్రీనివాస్ ని రంగసాయిపేట్ కాలనీస్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె రవీందర్ శాలువాతో ఘనంగా సత్కరించి మర్యాదపూర్వకంగా కలిశారు.గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 43వ డివిజన్ బెస్తం చెరువులో వర్షాభావం కారణంగా తగినంత నీరు లేకపోవడంతో, వినాయక విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏసీపీ కి వినతి పత్రం అందజేశారు.
చెరువులో నీటి మట్టం తక్కువగా ఉన్నందున, నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్రేన్లను ఏర్పాటు చేసి అన్ని విగ్రహాలు పూర్తిగా నిమజ్జనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీసు శాఖ, మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ శాఖ సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.
ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు శాఖ, ఇరిగేషన్ శాఖ సంబంధిత అధికారులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపురం మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నాగబండి శ్రీనివాస్ గుప్తా, శివకుమార్ పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.




## మహిళల భద్రత టీ-సేఫ్ అప్ గురించి .

### సుబెదారి లోని ఆక్సిఫార్డ్ హై స్కూల్ లో .

### షీ టీం ఎస్సై రావెళ్ల రామారావు అవగాహన సదస్సు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ ఎస్సై రామారావు అన్నారు. హన్మకొండ లోని ఆక్సిఫోర్డ్ హై స్కూల్ లో దాదాపు 150మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ ఎస్సై రామారావు మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగహన కలిగివుండాలని మహిళలు ఒంటరిగా తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్టైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్సిఫోర్డ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రమణ మరియుస్కూల్ ఇంచార్జి సంగీత ఉపాధ్యాయులు షీ టీమ్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.



# 22 భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు.

### డా. కోటూరి మానవతారాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

22 నిషేధిత జాబితాలోని భూముల విషయంలో బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో అనేక అపోహలు, అనుమానాలు సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టీపీసీసీ అధికార ప్రతినిధి, వరంగల్ , హనుమకొండ సమన్వయకర్త డా. కోటూరి మానవతారాయ్ అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూకోట్లాది ఎకరాల ప్రజల భూములను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చిందంటూ బీఆర్ఎస్ నేతలు విషప్రచారం చేస్తున్నారని, కానీ 22–ఏ సమస్య కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది కాదని స్పష్టం చేశారు. ఈ సమస్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచే ఉందని, గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కూడా 22–ఏ నిషేధిత జాబితా కొనసాగిందని తెలిపారు.ప్రభుత్వ నిషేధిత జాబితాలో మొత్తం 1,02,00,000 ఎకరాలు ఉన్నాయని, అందులో 3,73,000 ఎకరాలు ప్రైవేటు భూములు ఉన్నాయని, మిగిలిన భూముల్లో నిబంధనల ప్రకారం శాశ్వతంగా నిషేధిత జాబితాలో ఉండే భూములు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ధరణి పోర్టల్‌లో పొరపాటున 22–ఏ జాబితాలో చేరిన ప్రైవేటు భూములను సరిచేసేందుకు గతంలోనే సీసీఎల్ఏ నుంచి 03-11-2022న జవీ=చీశీ.3691/2022 సర్క్యులర్ జారీ అయిందని తెలిపారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో 22–ఏ జాబితాలో మార్పులు చేయాల్సి వచ్చిన సమయంలో కొన్ని ప్రాంతాల్లో పాత జాబితా తిరిగి నమోదవడంతో సమస్యలు ఏర్పడ్డాయని వివరించారు.స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి భూమి కూడా పొరపాటున నిషేధిత జాబితాలో చేరిన విషయమే దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు పొరపాట్లను సరిచేస్తామని ప్రకటించారని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించగా మొత్తం 980 ఫిర్యాదులు అందాయని చెప్పారు.పొరపాటున 22–ఏ జాబితాలో చేరిన అర్హులైన ప్రైవేటు భూముల సమస్యలను పరిష్కరించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేస్తున్నామని ఆయన తెలిపారు. అందువల్ల 22–ఏ సమస్యను కోట్లాది మంది ప్రజల సమస్యగా చిత్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదన్నారు.అధికారంలో ఉన్న సమయంలో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూముల విషయంలో జరిగిన వ్యవహారాలపై కూడా బీఆర్ఎస్ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డా. మానవతారాయ్ డిమాండ్ చేశారు. 2004 వరకు ఎకరం భూమి కూడా లేని కేసీఆర్ కుటుంబ సభ్యులకు 2026 నాటికి 9 జిల్లాలు, 24 మండలాలు, 31 గ్రామాల్లో 439.30 ఎకరాల భూములు ఎలా వచ్చాయో తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.అలాగే కేటీఆర్ కుమారుడు హిమాన్షుకు 46 ఎకరాల భూమి ఎలా వచ్చిందో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతల భూముల వ్యవహారాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించిన తర్వాత, రాజకీయంగా ఎదురుదాడి చేసేందుకు ముఖ్యమంత్రికి 175 ఎకరాల భూములు ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఫామ్‌హౌస్ పరిధిలో కలుపుకున్నట్లు ఆరోపణలు ఎదురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని, వాటిని అర్హులైన దళితులకు అందించాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.22 భూముల విషయంలో వాస్తవాలను ప్రజలకు వివరించి, అర్హులైన ప్రైవేటు భూ యజమానులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డా. కోటూరి మానవతారాయ్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే భూ రికార్డుల సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా 'అనే సేవను అందుబాటులో ఉంచింది అన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ 22 భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. 22–ఏ సమస్య గత ప్రభుత్వాల కాలం నుంచే ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రైవేటు భూ యజమానుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని భూదాన్, వక్ఫ్ బోర్డు భూముల ఆక్రమణలపై కూడా ఆయన స్పందించారు. ఈ భూముల ఆక్రమణలకు సంబంధించి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన ఎంత పెద్ద రాజకీయ నాయకులు ఉన్నా ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నాయకులు 22–ఏ నిషేధిత భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని, అక్రమంగా ఆస్తులు కూడబెట్టడంతో పాటు ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారని ఆరోపించారు.భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వాస్తవాలను తెలుసుకుని బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అయూబ్ సూచించారు.జర్నలిస్టుల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్య తన దృష్టిలో ఉందన్నారు. త్వరలోనే వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి, జర్నలిస్టుల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో సమన్వయం చేస్తామని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని అయూబ్ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ 22–ఏ భూముల విషయంలో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపడుతోందని, అర్హులైన భూ యజమానులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజలకు పారదర్శకమైన భూ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్, ఓబీసీ సెల్ చైర్మన్ ఓర్సు తిరుపతి, మహిళ జిల్లా అధ్యక్షురాలు కర్ణాటీ పార్వతమ్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, జిల్లా అధికార ప్రతినిధులు నిమ్మానిశేఖర్ రావు, ఎర్ర యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , కమలుద్దీన్, వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు ఈగ దామోదర్, చీంబఱ నాయకులు రహమతుల్లా, మహిబూద్ పాషా తో పాటు పలువురు నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.



## యూనియన్ బ్యాంక్ 54వ ఫౌండేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్న.

### వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం వరంగల్ యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా , యూనియన్ ఎం. ఎస్. ఎం ఎం. ఈ.ఫస్ట్ బ్రాంచి (యూ ఎం. ఫ్. బి.) నందు 54 వ ఫౌండేషన్ డే జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ రవీందర్ రెడ్డి ,రిలీఫ్ హాస్పిటల్ ప్రెసిడెంట్ డా.రమేష్ , యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ శ్రీ కమలాకర్ డీజీఎం , రీజనల్ అస్యూరెన్స్ హెడ్ సర్వేశ్ , కస్టమర్స్ సిబ్బంది పాల్గొన్నారు. వరంగల్ లోనే ఎం. ఎస్. ఎం. ఈ.స్పెషలిస్ట్ బ్రాంచ్ గా కస్టమర్స్ కి సేవలు అందిస్తున్న బ్యాంక్ గా పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రాయిన్ మార్కెట్ , ఎం. ఎస్. ఎం. ఈ., ఇండస్ట్రీస్ వారు బ్యాంక్ సేవలు తీసుకోగలరు అని బ్రాంచ్ మేనేజర్ శ్రీ బెజవాడ రాకేష్ విన్నవించుకున్నారు.




## లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో పడి యువకుడు మృతి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి



తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో , శోకసంద్రం అలుముకున్నాయి. శనివారం ఉదయం గోపాలపురం మండలం పెద్దాపురం వెళ్లేందుకు బయలుదేరిన గ్రామానికి చెందిన దేశాభత్తుల ప్రసాద్ (38) అనే యువకుడు చిట్యాల వద్ద ప్రమాదవశాత్తు లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో పడిపోయాడు. గమనించిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి ప్రసాద్‌ను బయటకు తీసినప్పటికీ, అప్పటికే నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. కంటికి రెప్పలా ఉండే యువకుడు అకస్మాత్తుగా అనంతలోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు సంఘటన పట్ల టీడీపీ యువగళం నాయకులు, కార్యకర్తలు తీవ్ర సంతాపం, విచారం వ్యక్తం చేశారు.

## యుసిఎఫ్, ఈఏపి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న.

### జిడబ్ల్యూఎంసి కమిషనర్ వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పట్టణాభివృద్ధికి సంబంధించి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ , ఎక్స్టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్ట్స్ పై మున్సిపల్ అధికారులకు అవగాహన కల్పించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (, హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం గచ్చిబౌలిలోని చాణక్య హాల్‌లో ప్రాంతీయ స్థాయి సామర్థ్య నిర్మాణ, ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కార్యదర్శి, జణహీూ డాక్టర్ టి.కె. శ్రీదేవి నాయకత్వం వహించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నతో పాటు తెలంగాణలోని పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవకాశాలు, బాహ్య సహాయంతో చేపట్టే ప్రాజెక్టుల రూపకల్పన, అమలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై అధికారులకు ఓరియంటేషన్ అందించారు.ఈ సందర్భంగా జిడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్నలి మాట్లాడుతూ, పట్టణాల సమగ్రాభివృద్ధికి అందుబాటులో ఉన్న నూతన ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఖజఖీ, జూ్రాం వంటి అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అవసరమైన నిధులను సమీకరించి, వరంగల్ నగరంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన పట్టణ సేవలు అందించేందుకు మరింత సమర్థవంతంగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ తరహా సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు మున్సిపల్ అధికారులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు





# గురుకుల విద్యాలయాల్లో నాసిరకం సరుకుల పంపిణీ

## రూ. 900 కోట్ల అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## అమ్మలా ఆదరించాల్సిన ప్రభుత్వమే విషం చిమ్ముతోంది

## తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ ఆగ్రహం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 19 :**

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లల భవిష్యత్తుతో ప్రభుత్వం రాక్షసంగా ఆడుకుంటోందని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం, స్వేరోస్ నెట్‌వర్క్, భీమ్ వారియర్స్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా చదువుకొని, పౌష్టికాహారం తిని ప్రయోజకులు అవుతారన్న నమ్మకంతో గురుకులాలకు పంపితే, ప్రభుత్వం మాత్రం కాసుల కక్కుర్తి కోసం కల్తీ సరుకులు పంపిణీ చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.?బ్లాక్ లిస్ట్‌లో ఉన్న 'నేకాఫ్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 900 కోట్ల నిత్యవసర సరుకుల కాంట్రాక్టును కట్టబెట్టడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెం. 17ను రద్దు చేసి, ఈ దందాలపై 'సిట్' ఏర్పాటుచేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.?

**కల్తీ ఆహారంతో క్యాన్సర్ ముప్పు : జీవో 17తో వికేంద్రీకరణకు ముగింపు**

విద్యార్థులకు అందించే ఆహారంలో బ్రాండ్ లేని నాసిరకం గోధుమపిండి, గంటసేపైనా ఉడకని ఆఫ్రికన్ పప్పులు, కల్తీ నూనెలు సరఫరా చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. మార్కెట్‌లో కేజీ రూ. 50 ఉండే గోధుమపిండిని రూ. 66కి, రూ. 40 ఉండే చక్కెరను రూ. 60కి, రూ. 221 ఉండే ఎండుమిర్చిని రూ. 350 చొప్పున అధిక ధరలకు చూపిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ నాసిరకం, కల్తీ ఆహారం తినడం వల్ల విద్యార్థులు పౌష్టికాహార లోపంతో పాటు మానసిక ఆందోళనలు, శరీర దృఢత్వం కోల్పోవడం, చివరికి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ?సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడిన కమిటీల ద్వారా నాణ్యమైన సరుకులు వచ్చాయో లేదో పరిశీలన చేసేవారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ కమిటీలను రద్దు చేసి సెంట్రలైజ్డ్ టెండర్ల పేరిట చిరు వ్యాపారుల పొట్ట కొడుతోందని విమర్శించారు. అధిక ధరల వల్ల విద్యార్థులకు వారానికి ఐదు రోజులు ఇవ్వాల్సిన గుడ్లను రెండు, మూడు రోజులకు కుదించి, అవి కూడా నాసిరకం (తక్కువ గ్రేడ్) గుడ్లను అందిస్తున్నారని ఆవేదన చెందారు. ?అదృశ్య శక్తుల చేతిలో 'నేకాఫ్'.. రద్దు చేయకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమం ఖాయం ?గతంలో ప్రభుత్వ మార్క్‌ఫెడ్ డిపార్ట్‌మెంట్ చేత బ్లాక్ లిస్ట్‌లో పెట్టబడిన 'నేకాఫ్' సంస్థకు ఏ ప్రాతిపదికన మళ్లీ టెండర్లు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు నిలదీశారు. అసలు నేకాఫ్ వెబ్‌సైట్‌లో బాధ్యుల పేర్లు ఉండవని, దానికి ఎండీ ఎవరో, అసలు కార్యాలయం ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదని తెలిపారు. శ్రీనివాసరావు, మస్తాన్ రావు అనే వ్యక్తులు తెరవెనుక ఉండి ముడుపులు అప్పగించే పనిలో పడ్డారని, అధికారుల సమక్షంలోనే ఈ దోపిడీ జరుగుతోందని వారు ఆరోపించారు. ?తక్షణమే నాసిరకం సరుకుల కాంట్రాక్టును వెనక్కి




తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వేదికగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ కో-కన్వీనర్ కంకణాల శ్రీనాథ్, స్వేరోస్ సీనియర్ నాయకులు దామెర్ల పృథ్వీ రాజ్, బక్క వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు నారపోగు నాగయ్య, కోండ్రు రామచంద్రు, సోలెపోగు శ్యాంసుందర్, హాస్టల్స్ నాయకులు సాయి, ప్రేమ్ కుమార్, బహుజన నాయకుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు కాషాయికరణ ప్రమాదం

## పేదలను విద్యకు దూరం చేస్తున్న పాలకులు

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి సెప్టెంబర్ 19:**

భారతదేశంలో విద్య కాషాయికరణ ప్రమాదంలో ఉందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ -తెలిపారు. విద్యను కాషాయికరణ చేయడంతో పాటు చరిత్రను వక్రీకరించేందుకు ప్రయత్నం జరుగుతుందని పసి మెదళ్లలో -మతోన్మాదాన్ని నింపుతున్నారని ఆయన ఆరోపించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఖమ్మం జిల్లా 28వ మహాసభలు -శనివారం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగాయి. మహాసభలను పురస్కరించుకుని పాత సిపిఐ కార్యాలయం నెహ్రూ నగర్ నుండి పాత బస్టాండ్ మయూరిసెంటర్ మీదుగా పోటు ప్రసాద్ నగర్ (ఐఎంఏ హాల్) వరకు విద్యార్థి ప్రదర్శన నిర్వహించారు. 28వ -మహాసభకు గుర్తుగా 28 మంది విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ పతాకాలను ధరించి ముందు నడిచారు. ఈ ప్రదర్శనలో పెద్ద సంఖ్యలో -విద్యార్థులు పాల్గొన్నారు. మహాసభలను పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ ఆవిష్కరించారు. మడుపల్లి లక్ష్మణ్, బుర్రా మనోజ్, అమృత అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన మహాసభల్లో పుట్టా -లక్ష్మణ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమేపి విద్యా విధానాన్ని మారుస్తూ వచ్చిందని శాస్త్ర సాంకేతిక -పరిజ్ఞానం పరుగులు పెడుతున్న నేటి తరుణంలో చాందస వాదాన్ని పసిమెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బడ్జెట్లో విద్యకు నిధుల కేటాయింపు పూర్తిగా తగ్గిపోయిందని కేటాయించిన బడ్జెట్ను కూడా ఖర్చు చేయడం -లేదని లక్ష్మణ్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే విద్యకు అత్యంత ప్రాధన్యతనిస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి పాలన ఆ ఆదిశగా సాగడం లేదన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ విషయంలో ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి పేద, మధ్యతరగతి -విద్యార్థులను విద్యకు దూరం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేటులో ఫీజులను నియంత్రించాల్సిన ఈ ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందన్నారు. ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే అతి గొప్ప విద్యార్థి సంఘమని స్వాతంత్ర్యానికి ముందు



స్వాతంత్ర్యం తర్వాత అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్కు ఉందన్నారు. -విద్యా రంగ సమస్యలపైనే కాకుండా సామాజిక సమస్యలు, నిరుద్యోగం తదితర సమస్యలపై ఏఐఎస్ఎఫ్ పోరాడుతూ విద్యార్థి ఉద్యమ సారధిగా నిలిచిందన్నారు. అనేక మంది యోధులు ఏఐఎస్ఎఫ్ పనిచేశారని వారందరి స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ -బహుముఖ పోరాటాల ద్వారా విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఏఐఎస్ఎఫ్ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశ విద్యారంగం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని పోరాటాలు -మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపుతాయన్నారు. విద్య అంగడి వస్తువుగా మారిందని కొనుగోలు శక్తి ఉన్న వారికే విద్య "అందుబాటులో ఉందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ నేతృత్వంలో పోరాడాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, ఇంచార్జి రావిశివరామకృష్ణ, మహిళా -సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బత్తినేని నీరజ, ఏపూరి లతాదేవి, ఏఐవైఎఫ్ నాయకులు మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, చింతల రమేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి శ్రీనివాసరావు రచనలు అక్షర ఆయుధాలు

## జర్నలిస్టుల హక్కుల పోరాటంలో ఆయన కలం అవసరం

## టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఖదీర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 19:**




సీనియర్ జర్నలిస్టు, కవి, రచయిత మంత్రి ప్రగడ శ్రీనివాసరావు రచనలు సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తూ ప్రజల్లో ఆలోచనను రేకెత్తిస్తున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్ అన్నారు. శనివారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ, ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్ సభకు అధ్యక్షత వహించారు. సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ తెలుగు భాషపై మక్కువ, సామాజిక అంశాలపై అవగాహన, నిరంతర కృషి శ్రీనివాసరావు రచనలకు ప్రత్యేకతను తీసుకొచ్చాయని అన్నారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో ఆయన రాసిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కథనాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయని గుర్తుచేశారు. అమెరికాలోనూ తెలుగు భాష, సంస్కృతి విశిష్టతను చాటిన శ్రీనివాసరావు ఖమ్మం జిల్లాకు చెందినవారు కావడం గర్వకారణమన్నారు. జర్నలిస్టుల హక్కులు, ఇళ్ల స్థలాల సమస్యలపై ఆయన అనుభవం, రచనా ప్రతిభ ఫెడరేషన్‌కు ఎంతో ఉపయోగపడాలని ఆకాంక్షించారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ శ్రీనివాసరావు రచనలు, కవితలు యువ జర్నలిస్టులకు స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని అన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు షేక్ జానీ పాషా, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మధుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుబాటి మాధవరావు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు తదితరులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన సాహిత్య, జర్నలిస్టు సేవలను గుర్తించి తగిన గౌరవ పురస్కారానికి సిఫార్సు చేసే అంశాన్ని పరిశీలించాలని సంతోష్ చక్రవర్తి సూచించారు. సత్కారానికి స్పందించిన మంత్రి ప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ అమెరికాలో అవార్డు పొందడం కంటే ఆత్మీయ జర్నలిస్టుల మధ్య ఫెడరేషన్, ప్రెస్ క్లబ్ వేదికగా సత్కారం పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సయ్యద్ ఖదీర్ నాయకత్వాన్ని, దువ్వా సాగర్, జానీ పాషా అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులు, ఇళ్ల స్థలాల సమస్యలతో పాటు జర్నలిస్టు సంక్షేమ అంశాలపై తన రచనా శక్తిని వినియోగిస్తానని తెలిపారు. హక్కుల సాధన కోసం అన్ని జర్నలిస్టు సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం శ్రీనివాసరావును శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు యూసుఫ్ పాషా, జర్నలిస్టులు ఎస్వీ రెడ్డి, రోషి రెడ్డి, మురళి, వీడియో జర్నలిస్టు అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు అర్షద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు..

# మెడిసిన్ సీటు సాధించిన రోకటి సుష్మకు ఆర్థిక సాయం.

## అభినందనలు : శెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త సెప్టెంబర్ 19 :**

జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ – ప్రమీల చిన్న కూతురు రోకటి సుష్మ ఏం బి బి ఎస్ సీటు సాధించిన సందర్భంగా ఖమ్మం రాపర్తి క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలుపుతూ ఆర్థిక సహకారం అందించారు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, ట్రస్టు బోర్డు చైర్మన్ కనకం జనార్ధన్ రావు, కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, జిల్లా కోశాధికారి మదూరీ పూర్ణ చందర్ రావు, సీనియర్ నాయకులు కాపు జేఏసీ చందు జనార్ధన్, డాక్టర్ గడల శ్రీనివాసరావు, తీగల విజయ్, రాపర్తి శరత్ కుమార్, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ముత్యం ఉప్పలరావు, సముద్రాల శ్రీనివాసరావు, జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్, సూరపనేని బాబురావు, గంగిశెట్టి శ్రీనివాస్, సి హెచ్ విప్లవ కుమార్, పసుపులేటి నాగేశ్వరరావు, బైరిశెట్టి శ్రీనివాసరావు, తాళ్లూరి సోమయ్య, రామిశెట్టి సత్యనారాయణ, వెంపటి నాగేశ్వరరావు నాయుడు , రాపర్తి అరవింద్, రంగిశెట్టి వరుణ్, కాసం వినయ్, జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మంచిగా చదువుకుని మంచి డాక్టర్ గా రాణించాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివించిన తల్లి తండ్రులనూ సన్మానించి అభినందనలు తెలిపారు



# ఐజెయూ ఆధ్వర్యంలో 21న హెల్త్ క్యాంప్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 19:**

ఈ నెల 21న సోమవారం ఉదయం 10 గంటలకు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యశోద క్లినిక్ సెంటర్ లో యశోద హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి గౌస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఇంకా యూనియన్ రాష్ట్ర, జిల్లా, నగర బాధ్యులు, నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ. శిబిరం లో గుండె పరీక్షలతో పాటు ఇతర జనరల్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని జర్నలిస్ట్ మిత్రులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి వినియోగించుకోగలరని కోరారు.

# మర్రిగూడెంలో రైతులకు ఏటీఎంఏ శిక్షణ

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫెర్టిలైజర్ యాప్ ఏడు వరి సన్న రకాల గురించి అవగాహన

**అన్నపురెడ్డిపల్లి,19/09/2026,నిలగిరి వార్త న్యూస్**

అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు రైతులకు ఏటీఎంఏ (ఆత్మ) లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట ఏడిఏ రవికుమార్ గారు మాట్లాడుతూ రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ, ఫర్టిలైజర్ యాప్, 7 వరి సన్న రకాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ఎలినో ప్రభావం ఉన్నందున యాసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో అనూష, వెటర్నరీ డాక్టర్ బుచ్చి బాబు, ఏఈఓ ప్రశాంత్, సంధ్యారాణి, శాంతి, ఉప సర్పంచ్ కాటన్ రాజు గారు మరియు రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం

## హిందీ భాషా మాధుర్యాన్ని అందరికీ పంచాలి

## భారతదేశ సంస్కృతిని ప్రతిబింబించే హిందీ భాష

## జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

హిందీ భాష మాధుర్యాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ అన్నారు. హిందీ ఫోరం, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శనివారం రోజున కామారెడ్డిలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించిన హిందీ దివస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అని, ఇది జనసంపర్క భాషగా విశేష ప్రాధాన్యం పొందిందన్నారు. సమున్నత సాహిత్య సంపదను కలిగిన ప్రాచీన భాషగా హిందీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ప్రస్తుతం అనేక దేశాల్లో హిందీ మాట్లాడే ప్రజల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని పేర్కొన్నారు. హిందీ భాషను ప్రతి ఒక్కరూ ఆదరించి, అభ్యసించాలని పిలుపునిచ్చారు. హిందీ సాహిత్య విలువలను వివరించిన ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న శాతవాహన విశ్వవిద్యాలయం అధ్యాపకులు ప్రొఫెసర్ వాసాల వరప్రసాద్ హిందీ భాషా మాధుర్యాన్ని సమాజానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. హిందీ భాషాభివృద్ధికి భాషా పండితులు చేస్తున్న సేవలను కొనియాడుతూ, హిందీ సాహిత్యంలోని విలువలు, వైభవాన్ని వివరించారు. హిందీ అభ్యాస దీపిక' స్టడీ మెటీరియల్ ఆవిష్కరణఈ సందర్భంగా బిబిపేట ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు నర్సింలు పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన హిందీ అభ్యాస దీపిక' స్టడీ మెటీరియల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హిందీ పండితులకు సన్మానం - విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. హిందీ దివస్ వేడుకల్లో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. హిందీ భాష ఔన్నత్యం, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రతిబింబించే విధంగా విద్యార్థులు హిందీ పాటలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు, దేశభక్తి గేయాలు ప్రదర్శించి సభికులను విశేషంగా అలరించారు. విద్యార్థుల ప్రతిభకు హాజరైన అతిథులు అభినందనలు తెలియజేస్తూ, హిందీ భాష పట్ల వారి ఆసక్తిని ప్రశంసించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సీనియర్ హిందీ పండితులను ఘనంగా సన్మానించారు. అలాగే హిందీ దివస్ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు
















బహుమతులు ప్రదానం చేశారు. హిందీ ఫోరం సమిష్టి కృషికి ప్రశంసలుజిల్లా విద్యాశాఖ అధికారులు బలరాం, నీలం లింగం, వేణు శంకర్,లింగం మాట్లాడుతూ, హిందీ ఫోరం ఆధ్వర్యంలో ఇంత ఘనంగా హిందీ దివస్ నిర్వహించడం జిల్లా హిందీ పండితుల సమిష్టి కృషికి నిదర్శనమని అభినందించఈ కార్యక్రమంలో జిల్లా హిందీ ఫోరం అధ్యక్షులు ఇంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సహేందర్ నాథ్, కోశాధికారి విక్రమ్ కుమార్, ముఖ్య సలహాదారులు నార్ల అరుణ్ కుమార్, చింతల లింగం, గఫూర్ శిక్షక్, బి.ఎన్. గిరి, గజెల్లి రమేష్, వంశీధర్, పంచశీల, నరసింహులు, లక్ష్మణ్, సుదర్శన్, శ్యాం కుమార్ తదితర హిందీ పండితులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీజే కు అనుమతి లేదు. ప్రజల సమస్యకు పరిష్కారం చూపిన మాచారెడ్డి పోలీసులు

### డీజే కోసం చెల్లించిన రూ.60,000/- అడ్వాన్స్‌కు మాచారెడ్డి ఎస్ఐ విజయ్ చొరవతో సమస్యకు పరిష్కారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన ఆదర్శ్ యూత్ గణపతి మండల అధ్యక్షుడు గడ్డం శ్రీకాంత్ గణేష్ నిమజ్జనం సందర్భంగా డీజే ఏర్పాటు కోసం సుమారు 15 రోజుల క్రితం ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన " = ఐజీ" నిర్వాహకుడికి రూ. 60,000/- అడ్వాన్స్‌గా చెల్లించారు.

గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే వినియోగానికి అనుమతి లేని నేపథ్యంలో, తాను చెల్లించిన అడ్వాన్స్ మొత్తాన్ని తిరిగి ఇప్పించాలని గడ్డం శ్రీకాంత్ మాచారెడ్డి పోలీసులను ఆశ్రయించారు.

విషయాన్ని గుర్తించిన మాచారెడ్డి ఎస్ఐ విజయ్ డీజే నిర్వాహకుడితో మాట్లాడి, గడ్డం శ్రీకాంత్ ముందుగా చెల్లించిన రూ. 60,000/- అడ్వాన్స్ మొత్తాన్ని పూర్తిగా తిరిగి ఇప్పించారు.

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిబంధనలను కఠినంగా అమలు చేస్తూనే, ప్రజలకు ఎదురయ్యే సమస్యలకు




మానవీయ దృక్పథంతో పరిష్కారం చూపుతున్నామని పోలీసులు తెలిపారు. నిబంధనలు చెప్పడమే కాదు.. ప్రజల సమస్యకు పరిష్కారం చూపడమే పోలీసుల బాధ్యత అనే సందేశాన్ని మాచారెడ్డి పోలీసులు మరోసారి చాటిచెప్పారు.

# కామారెడ్డి మున్సిపల్ వినాయకుని లడ్డూ వేలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రుల ముగింపును పురస్కరించుకుని వినాయక శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో డీఈ హన్మంతరావు ?42,500/-లకు లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,కౌన్సిలర్స్, అధికారులు,సిబ్బంది, భక్తులు పాల్గొని డీఈ హన్మంతరావు కి అభినందనలు తెలిపారు.





# సాంప్రదాయ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ నిమజ్జనం

### సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ డప్పు వాయిద్యాల నడుమ గణనాథునికి ప్రత్యేక పూజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ డప్పు వాయిద్యాల నడుమ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, గణేష్ మండపాల నిర్వాహకులు సైతం సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. భక్తి, సంప్రదాయాలు, సామరస్యాన్ని చాటే విధంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రజలు పోలీసులకు సహకరిస్తూ నిబంధనలు పాటించాలని, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.



# యంగ్ మాస్టర్ మైండ్ స్కూల్ లో గణనాధునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ అన్నదాన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

యంగ్ మాస్టర్ మైండ్ స్కూల్ లో గణనాధునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రిన్సిపల్ వి.రజిత రెడ్డి. గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి. కామారెడ్డి జిల్లా యంగ్ మాస్టర్ మైండ్ హై స్కూల్ లో అన్నదానం కార్యక్రమం, గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని. ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భజన భక్తి పాటలు. భక్తిశ్రద్ధలతో 9 రోజులు గణనాధునికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యంగ్ మాస్టర్ మైండ్ హై స్కూల్ ప్రిన్సిపల్ వి.రజిత రెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకొని ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. గణనాధుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ల పేరుతో మోసం చేస్తే కఠిన చర్యలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



"రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్న 'చేయూత' పింఛన్ల పథకాన్ని అడ్డుపెట్టుకుని, కొంతమంది దళారులు, మధ్యవర్తులు పేద ప్రజల నుండి డబ్బు వసూలు చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది. ఇది చట్టవిరుద్ధం. ఎవరైనా పింఛన్ ఇప్పిస్తామని మీ నుండి డబ్బులు ఆశిస్తే, తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయండి. దళారుల బారినపడి మోసపోవద్దు."'పింఛన్ల పంపిణీకి ఎలాంటి దళారులు అవసరం లేదు. కేవలం అర్హులైన వారికే పింఛన్ నేరుగా వారి ఖాతాలోకి అందుతుంది. మరియు మీ ఇంటికి అధికారులు వచ్చి ఆన్లైన్ ఫోటో వెరిఫికేషన్ చేయడం జరుగుతుంది. ఎవరైనా డబ్బులు ఆశీస్తే వారు ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నట్లే. "పేద ప్రజల పొట్టగొట్టి, ప్రభుత్వ పథకాలతో వ్యాపారం చేసే ఏ దళారీని, మధ్యవర్తిని కూడా క్షమించం. మీరు నేరుగా మునిసిపల్ ఆఫీసులో ఫిర్యాదు చేసిన వెంటనే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఈ సందేశం ద్వారా తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.

# వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మున్సిపల్ కార్యాలయంలో వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్పు ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వినాయకచవితి నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సుఖసంతోషాలతో ఉండాలని చైర్పర్సన్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి మధుసూదన్, సీఐ నరహరి, ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.



# గుండె చప్పుడు జే.ఆర్










## అన్ని బాధ్యతలు తనవిగా బాల్క..

## నిన్నటివరకు బలంగా ఉన్న బిఆర్ఎస్ ఇక బలహీనం పడుతుందా?..

## నేడు రవీందర్ దిన కర్మ..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన జంగిలి రవీందర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడిగా, గొప్ప ఉద్యమకారుడిగా, మానవత్వం ఉన్న మనిషిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. రవీందర్ అనారోగ్యం కారణంగా ఇటీవల హైదరాబాద్ లోని ఆసుపత్రిలో మృతి చెందరు. రవీందర్ లేని లోటు ఆయన కుటుంబ సభ్యులకు, పార్టీకి మాత్రమే కాదని రవి మృతి సమాజానికి తీరని నష్టం అని ఆయన హితులు, సన్నిహితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా రవీందర్ గురించి పలువురు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల నుండి రవీందర్ ప్రస్థానం మొదలైందని అన్నారు. బొగ్గు గనిలో సరైన సదుపాయాలు లేని సమయంలో కార్మికులు ఎంతగానో శ్రమ దోపిడీకి గురయ్యేవారని అన్నారు. చాలిచాలని జీతాలతో జీవనం సాగించే కార్మికులను లక్ష్యంగా చేసుకొని బెల్ట్ లో వెలసిన బెల్టు షాపులు, సారాయి దుకాణాల పై యువకులు, మహిళలు చేసిన దాడుల్లో రవీందర్ ముఖ్య భూమిక పోషించారని అన్నారు. మంచి విద్యావంతుడు కావడం కార్మిక ప్రాంతంలో ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం అవసరమైతే బాధితుల బాధలను, సమస్యలను అర్జీలు రూపంలో రాసి ఇస్తూ సమస్యను తన సమస్యగా భావించి పరిష్కారం కోసం చివరి వరకు పోరు చేయడంలో తనకు సాటిలేరని అన్నారు. మితవాద పార్టీలు, అతివాద పార్టీలు, కత్తుల బోను లాంటి కోల్ బెల్ట్ రాగద్వేషాలు అన్నిటినీ సిరుల తల్లి సింగరేణమ్మ మెడలోని పూల హారంగా భావిస్తు అందరి హృదయాలు గెలుచుకున్నారు. సమాజమే తన కుటుంబంగా భావించి సమాజం కోసం చివరివరకు రవీందర్ అందించిన కాంట్రిబ్యూషన్ లో ఆయన జీవిత భాగస్వామి సంపూర్ణ అందించిన పరిపూర్ణ మద్దతు, ఆ అమ్మ ఓర్పు వెలకట్టలేనిది, వెల్లడించడానికి సాధ్యం కాని త్యాగం ఎంతో ఉంది. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు వెంట అన్నివిధాలా అండగా ఉంటూ ఓదెలు రాజకీయ ప్రయాణంలో రథసారథిగా రవీందర్ ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన నాయకులు, కార్యకర్తల అరెస్టులకు పూర్తి బాధ్యత వహిస్తూ తనపై కేసులు వేసుకున్నారు రవి సహా ఆయన ఉద్యమ మిత్రులు. నాడు ఎమ్మెల్యే అయిన నల్లాల ఓదెలు వద్ద వ్యక్తిగత సహాయకుడిగా ఉంటూ ప్రజల అభినందనలు ఓదెలుకు అందిస్తూ అధికారం అనే అంధకారంలో కొంతమందిచే జరిగిన తప్పులకు, పొరపాట్లకు అపరాధ భారాన్ని రవీందర్ సిలువగా మోశారు. ఎంతో ఉద్యమ చరిత్ర కలిగిన రవీందర్ కు గులాబీ పార్టీ అధికారిక గుర్తింపు పదువులు ఇవకపోయిన పార్టీ అధినేత కేసీఆర్ ఆలోచనలకు ఆదేశాలకు అనుగుణంగా పనిచేశారని చెప్పేందుకు సాక్ష్యంగా నిలుస్తుంది బాల్క సుమన్ వెంట జే.ఆర్ మడమ తిప్పని ప్రయాణం. ఉద్యమ సమయంలోనే నమ్మకద్రోహం, వెన్నుపోటు క్రీడలు అంటే ఏంటో పరిపూర్ణంగా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మొదటి నుంచి జే.ఆర్ ను అమితంగా గౌరవించడం జే.ఆర్ మాటలకు ప్రాధాన్యత ఇచ్చి పట్టణ బాధ్యతలు అప్పగించడం కనిపిస్తుంది. జే.ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయం నుండి అండగా ఉండి ఇక జే.ఆర్ లేడు అనే మాటను విని భోరుమంటూ బాధను తట్టుకోవడంలో ఓడిపోయాడు ఆ కరుడుగట్టిన ఉద్యమకారులు బాల్క సుమన్, మేడిపల్లి సంపత్ సహా పలువురు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయం నుండి నేడు ఆదివారం మధ్యాహ్నం మందమర్రిలో జరగనున్న జే.ఆర్ దిన కర్మ వరకు అన్ని బాధ్యతలు, ఖర్చులు తనవిగా బాల్క సుమన్ భావించి ముందు నిలవడం చూస్తే చెన్నూరు నియోజకవర్గ చరిత్రలో కాదు మొత్తం సింగరేణి కోల్ బెల్ట్ చరిత్రలో బాల్క సుమన్ మాత్రమే నిలిచారు. గులాబీ పార్టీ పై ప్రతిపక్ష పార్టీలు, ప్రత్యర్థులు చేసే ఆరోపణలు విమర్శలకు హుందాగా వ్యవహరిస్తూ గౌరవంగా మాట్లాడుతూ సూటిగా సమాధానాలు చుబుతు రాజకీయాలు వేరు మానవ సంబంధాలు వేరంటు ప్రేమకు ప్రతిక అయిన గులాబీ గుండె చప్పుడుగా వ్యహరించిన జే.ఆర్ గులాబీ పార్టీని బలహీనపడకుండా కంటి రెప్పల కాపాడుకున్నారు. జే.ఆర్ మృతితో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన ముఖ్య సమయంలో పట్టణ అధ్యక్షుడి పదవి కోసం వెంపర్లాడటం చూస్తే ఇదేనా జే.ఆర్ పట్ల కొందరిలో తమ అభిమానం అనిపిస్తుంది.

### అధినేత కేసీఆర్ ఔదార్యం ఉంటుందా?..

జే.ఆర్ అంటే బాల్క సుమన్ మనస్సు గెలుచుకున్న నాయకుడు మాత్రమే కాదు బొగ్గు బిడ్డల హృదయాలు తడిమిన మనిషి. జే.ఆర్ గులాబీ పార్టీని బలహీనపడకుండా చూసుకున్న నేత మాత్రమే కాదు, గులాబీ వీర సైనికులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎల్లవేళలా కాపుకాసిన వీర సైనికుడు. ఓ కుటుంబ పోషకుడిగా ఉన్న జే.ఆర్ తన కుటుంబం కంటే సమాజమే ముఖ్యం అని చివరివరకు గులాబీ అధినేత కేసీఆర్ పార్టీ రథాన్ని ముందుకు నడిపి అనారోగ్య సమస్యలతో అప్పుల ఊబిలోకి పోయి ఇక విశ్రాంతి తీసుకున్నారు. పెద్దదిక్కు కోల్పోయిన జే.ఆర్ కుటుంబ సభ్యుల పట్ల ఇప్పుడు గులాబీ అధినేత కేసీఆర్ ఔదార్యం ఉంటుందా అన్న ప్రశ్న కోల్ బెల్ట్ వ్యాప్తంగా చర్చకు తెరలేపింది?..

# కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

## పారదర్శకంగా, రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణ: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి

**కామారెడ్డి జిలా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా భారత రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలిలోని 15 స్థానాల భర్తీకి నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ను ఎన్నికల పరిశీలకులు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, ఎన్నికల అధికారి, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ టి. ప్రశాంత్ రెడ్డి విడుదల చేశారు. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుల ఆదేశాల మేరకు ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి తెలిపారు. ఎన్నికల షెడ్యూల్నా మినేషన్ ఫారాల స్వీకరణ:స్థానిక తహశీల్దార్ కార్యాలయాల లేదా మండల పరిషత్ కార్యాలయాల నుంచి నామినేషన్ ఫారాలను పొందవచ్చు. నామినేషన్ల దాఖలు:సెప్టెంబర్ 24న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కామారెడ్డి ×ఖూజ కలెక్టరేట్లోని గది నంబర్ 02లో నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల పరిశీలన:సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ:సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. తుది అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు:సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి, ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు. పోలింగ్:అక్టోబర్ 4న ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్




బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి:అక్టోబర్ 4న సాయంత్రం 4:00 గంల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అభ్యర్థులకు ముఖ్య నిబంధనలుఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎటువంటి క్రిమినల్ నేరాలకు పాల్పడి ఉండకూడదని, క్రిమినల్ రికార్డు లేనివారై ఉండాలని అధికారులు తెలిపారుఅభ్యర్థులు ఫారమ్-××ను పూర్తిగా నింపి, ?10,000/- నాన్-రిఫండబుల్ రుసుము చెల్లించాలి. అలాగే అర్హులైన ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతిపాదకుడు, బలపరిచే వ్యక్తి సంతకాలతో నామినేషన్ దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. ఓటర్లు పోలింగ్ రోజున తప్పనిసరిగా తమ ఫోటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనలు, సందేహాల నివృత్తి కోసం ఎన్నికల అధికారి 9989487624 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ఓ బృహత్తర కార్యక్రమం

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వెల్లడి

**నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో మదనపల్లెలోని జిల్లా పోలీసు కార్యాలయ పరిసరాల్లో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ (వెల్ఫేర్) ఎం.రవికుమార్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అంతా ఏకమై శ్రమదానం చేసి,కార్యాలయం చుట్టూ చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలు,పిచ్చిమొక్కలను పూర్తిగా తొలగించారు. వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా గుంతలను మట్టితో పూడ్చివేసి,పరిసరాలను శుభ్రం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు ప్రజారోగ్యానికి మేలు చేసే సామాజిక కార్యక్రమాల్లోనూ తాము ఎల్లప్పుడూ ముందుంటామని పోలీసు శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## నీట్ లో శ్రీచైతన్య పూర్వ విద్యార్థిని సత్తా

### - కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి హర్షం

**నీలగిరి వార్త:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని చెర్లోపల్లి హర్షిత నీట్ -యూజీలో ప్రతిభ కనబరిచి వైద్య విద్యలో అడుగుపెట్టారు. ఇటీవల వెలువడిన నీట్ -యూజీలో 478 మార్కులు సాధించి అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. పూర్వ విద్యార్థిని హర్షిత సాధించిన ఈ విజయం పట్ల శ్రీచైతన్య కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. అనంతరం విధ్యార్థినికీ బహుమతి ప్రదానం చేశారు. విజయాన్ని ప్రశంసిస్తూ భవిష్యత్ లో మరింత ఉన్నతస్థాయికి ఎదిగి మంచి వైద్యురాలిగా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.




## ద్విచక్ర వాహనాలు ఢీ ఇద్దరు మృతి!

**నీలగిరి వార్త:**

నియోజకవర్గ పరిధిలోని చౌడేపల్లి మండలం పలమనేరు రహదారిలోని చిట్రెడ్డిపల్లి వద్ద శనివారం ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు లోకి వెళ్తేచౌడేపల్లి కుమ్మరి వీధికి చెందిన వెంకటరమణా కుమారుడు మహేష్ కురపల్లికి చెందిన సంతోష్ ద్విచక్ర వాహనంలో ఎదురెదురుగా వస్తు ఒకరికొకరు ఢీకొనడంతో మృతి చెందారని మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయని, ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు .పోలీసులు కేసు నమోదు చేశారు పూర్తి వివరాలు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## ఆదివారం కలకడలో టీడీపీలోకి పలువురు జిలాని భాష ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల చేరిక ముహూర్తం ఫిక్స్.

**నీలగిరి వార్త:**



కలకడ మండలంలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి .వైఎస్సార్సీపీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు పత్రికా ప్రకటన. దండు జిలాని బాషా ఆధ్వర్యంలో చేరికలుకలకడ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ దండు జిలాని బాషా౦.ీ కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాజకీయంగా చర్చనీయాంశం..ఒకే కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతుండటంతో కలకడ మండలంలో ఈ పరిణామం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. చేరిక కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.